
జనగామలో బతుకమ్మ ఆడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ


పాలకుర్తి మండలం దర్దేపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


జనగామ మండలం చీటకోడూరులో బతుకమ్మలతో వస్తున్న మహిళలు


నర్మెట మండలం వెల్దండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దేవరుప్పులలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు

# సద్దుల బతుకమ్మ సంబురం

- జిల్లా కేంద్రంలో వైభవంగా వేడుకలు
- హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి, రైతుబంధు సమితి చైర్మన్ తాటికొండ

జనగామ, నమస్తేతెలంగాణ/ జనగామ చౌరస్తా, అక్టోబర్ 22 : సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. జనగామ పట్టణం బతుకమ్మకుంటతో పాటు రైల్వేస్టేషన్ ఏరియా, బాణాపురం వెంకటేశ్వరస్వామి ఆలయం, గీతానగర్, గిర్నిగడ్డ, రెడ్డిస్ట్రీట్, గణేష్‌వాడ, గుండ్లగడ్డ, ధర్మకంచ, సంజయ్‌నగర్, అంబేద్కర్ నగర్, శ్రీరాంనగర్, బాలాజీనగర్, జ్యోతినగర్, కుర్మవాడ, సాయినగర్ ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. తంగేడు, గూనుగు, బంతి, పట్టుకుచ్చు, గుమ్మడి, తామర పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను తయారు చేసి, వాటిని వివిధ రకాల రంగులతో అలంకరించారు. బతుకమ్మ కుంటలో జరిగిన బతుకమ్మ వేడుకలకు వందలాది మంది మహిళలు తరలి వచ్చి బతుకమ్మ ఆడారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి నీలిమ దంపతులతో పాటు టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరయ్యారు. దుర్గమ్మ గుడి, రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా, ముత్తిరెడ్డి, తాటికొండ మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలకు మన తెలంగాణే ప్రతీక అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే వేడుకలకు తొలిసారిగా హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఏడాదికి బతుకమ్మకుంటతో పాటు రంగప్ప చెరువు వద్ద కూడా మహిళలంతా కలిసి బతుకమ్మలు ఆడుకునే విధంగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. టీఎస్ ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణ సుందరీకరణ పనులు అద్భుతంగా చేపట్టామని తెలిపారు. బతుకమ్మకుంటలో వేలాది మంది మహిళలంతా కలిసి బతుకమ్మ ఆడుకోవడం ఆనందంగా ఉందన్నారు. రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వారి కష్ట సుఖాలను బతుకమ్మ దగ్గర పాటల రూపంలో లయబద్ధంగా ఆడి పాడుతారని కొనియాడారు. బతుకమ్మ నిమజ్జనం చేసిన తర్వాత ఆడపడుచులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకొని, మలీదలు ప్రసాదంగా పంచిపెట్టుకున్నారు. ఇదిలా ఉండగా సద్దుల బతుకమ్మ వేడుకల్లో వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం సూచనల మేరకు ఏసీపీ కే దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ బందోబస్తును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ యాదగిరిరెడ్డి, వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, పేర్ని స్వరూప, బొట్ల శ్రీనివాస్, ముస్త్యాల దయాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, నాయకులు బండ యాదగిరి, మేకపోతుల ఆంజనేయులు, నీల యాదగిరి, జూకంటి శ్రీశైలం, ఊడ్గుల నర్సింహులు, వంగ ప్రణీత్‌రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, నారోజు రామేశ్వరాచారి, గుర్రం నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ సేవెల్లి మధుసూదన్, పంతులు ప్రభాకర్, పానుగంటి ప్రవీణ్, తిప్పారపు విజయ్, ఆనంద్, బక్క లక్ష్మణ్, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జ్ రాజు, నర్ర నవీన్, సౌడ మహేశ్, మహ్మద్ తన్వీర్, సతీశ్, సత్తిరెడ్డి, యాకుబ్ పాషా పాల్గొన్నారు.


దేవరుప్పుల మండలం గొల్లపల్లిలో బతుకమ్మ వేడుకలు


స్టేషన్‌ఘన్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చిల్పూరు మండలం లింగంపల్లిలో బతుకమ్మలతో స్థానికులు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కొడకండ్ల, అక్టోబర్ 22 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని రేగులలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోవైపు మండల కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


కొడకండ్లలో బతుకమ్మ వేడుకల్లో ఉషాదయాకర్‌రావు

